ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమీకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం



తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

యూపీఐపై కేంద్రం స్పష్టీకరణ విడుదల

– విదేశీ ప్రభావం వాదనల ఖండన – యూపీఐ

స్వతంత్ర అభివృద్ధి ప్రస్థానం – వ్యాపార లావాదేవీలపై స్వల్ప రుసుము

– వినియోగదారులకు సేవలు యథాతథ ఉచితం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16(అక్షరం న్యూస్)

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ వ్యవస్థలో మర్చంట్ డిస్కౌంట్ రేట్ మార్పుల వెనుక విదేశీ శక్తుల ప్రభావం ఉందంటూ వస్తున్న ప్రచారాన్ని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. యూపీఐకు సంబంధించిన విధాన నిర్ణయాలన్నీ దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పూర్తిగా స్వతంత్రంగా తీసుకుంటున్నామని స్పష్టం చేసింది. ఈ మేరకు సామాజిక మాధ్యమ వేదిక ద్వారా విడుదల చేసిన ప్రకటనలో కేంద్రం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించింది.

THURSDAY 17TH SEPTEMBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 182 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం, సెప్టెంబర్ 17, 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :182 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

సస్పెన్షన్‌పై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

– బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్

– అసెంబ్లీలో ప్రశ్నలను ఎదుర్కోలేకే చర్యలని ఆరోపణ

– ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు

హైదరాబాద్, సెప్టెంబర్ 16

(అక్షరం న్యూస్)

అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.



➤ మిగతా 2వ పేజీలో..



హరీశ్‌రావుపై పొంగులేటి ప్రశ్నల వర్షం

– అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై వ్యాఖ్యలు

– పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై ఆరోపణలు

– 22ఏ భూముల అంశంపై కీలక వివరాలు

– అసెంబ్లీ లాబీలో మంత్రి స్పందన

02



22ఏ భూముల సమస్యలు పరిష్కారం చేస్తాం

– 30 రోజుల్లో నిర్ణయాలు తీసుకుంటామని సీఎం హామీ

– హైపవర్ అధికారుల కమిటీ ఏర్పాటు

– నిరుపేదల ఆస్తుల రక్షణకు చర్యలు

– 12 కీలక అంశాలపై కార్యాచరణ ప్రకటింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 16

(అక్షరం న్యూస్)

రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న నిరుపేదల ఆస్తుల సమస్యలకు 30 రోజుల్లోగా న్యాయం జరిగేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటించారు. 22ఏ నిషేధిత జాబితాకు సంబంధించిన వివాదాల పరిష్కారం కోసం సీసీఎల్‌ఏ ప్రత్యేక కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శి, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులతో కూడిన హైపవర్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. న్యాయబద్ధమైన అంశాల్లో పేదలకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

➤ మిగతా 2వ పేజీలో..

తెలంగాణ విమోచన చరిత్ర ప్రదర్శన ప్రారంభం

– పరేడ్ గ్రౌండ్స్‌లో ఫోటో గ్యాలరీ ఎగ్జిబిషన్ ప్రారంభం

– అమరవీరుల త్యాగాలను గుర్తు చేసిన ఈటెల రాజేందర్

– భావితరాలకు చరిత్రను చేరవేయాలన్న లక్ష్యం

సెప్టెంబర్ 16(అక్షరం న్యూస్)

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీ ఎగ్జిబిషన్‌ను మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావుతో కలిసి ఈటెల రాజేందర్ ప్రారంభించారు. తెలంగాణ విమోచన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల చరిత్రను నేటి తరానికి తెలియజేయాలనే లక్ష్యంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



వరదల నివారణకు చెరువులే రక్షణ: రంగనాథ్

– పట్టణీకరణతో నగరాలకు పెరుగుతున్న వరద ముప్పు

– చెరువుల పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

– యువ ఆపద మిత్రులు సేవాభావంతో ముందుకు రావాలి

– అక్రమ నిర్మాణాలు కూడా వైపరీత్యాలకు కారణమని హెచ్చరిక

– హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (అక్షరం న్యూస్)

పట్టణీకరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో నగరాల్లో వరదల ముప్పు పెరుగుతోందని, ప్రాణ, ఆస్తి నష్టాల నివారణలో ప్రభుత్వ శాఖలతో పాటు యువ ఆపద మిత్రులు కూడా కీలక పాత్ర పోషించాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. నాగోలులోని హైడ్రా శిక్షణ కేంద్రంలో యువ ఆపద మిత్ర ఐదో బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి శిక్షణార్థులకు దిశానిర్దేశం చేశారు.

➤ మిగతా 2వ పేజీలో..

పొంగులేటిపై హక్కుల ఉల్లంఘన నోటీసు

– స్పీకర్‌కు పిటిషన్లు సమర్పణ

– శాసనసభ వ్యాఖ్యలపై వివాదం

– ఆరోపణలు అసత్యమని బీఆర్ఎస్ నేతల వాదన

హైదరాబాద్, సెప్టెంబర్ 16

(అక్షరం న్యూస్)

ఈ నెల 12న శాసనసభలో తమపై కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసత్య ఆరోపణలని పేర్కొంటూ

➤ మిగతా 2వ పేజీలో..

ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే

అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి అసత్య ఆరోపణలు

తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత విమర్శ



హైదరాబాద్, సెప్టెంబర్ 16(అక్షరం న్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన భూ ఆరోపణలపై తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తీవ్రంగా స్పందించారు. తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తుల కంటే ఒక్క గజం భూమి అదనంగా ఉన్నట్లు నిరూపించినా, ఆ భూమిని ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె సవాల్ విసిరారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి తన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేశారని, ఆయన మాటలపై తమకు విశ్వాసం లేదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆమె డిమాండ్ చేశారు.

➤ మిగతా 2వ పేజీలో..


ఉద్యాన పంటలకు రూ.1000 కోట్ల ప్రోత్సాహం

– అసెంబ్లీలో మంత్రి తుమ్మల వెల్లడి

– ఉద్యాన సాగు విస్తరణపై దృష్టి

– పామాయిల్ పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు

– రైతుల ఆదాయ పెంపే లక్ష్యం



హైదరాబాద్, సెప్టెంబర్ 16(అక్షరం న్యూస్)

రాష్ట్రంలో ఉద్యాన పంటల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. ఉద్యాన పంటల పరిధిని విస్తరించేందుకు సుమారు రూ.1,000 కోట్ల మేర పెట్టుబడులతో వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

➤ మిగతా 2వ పేజీలో..

అక్టోబర్ 10 నుంచి దసరా సెలవులు

– ఎస్ఏ-1 పరీక్షల షెడ్యూల్ విడుదల

– అక్టోబర్ 1 నుంచి 9 వరకు పరీక్షలు

– తరగతుల వారీగా వేర్వేరు పరీక్ష సమయాలు

– సన్నద్ధం కావాలని విద్యాశాఖ సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు విద్యాశాఖ కీలక ప్రకటన చేసింది. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం సమ్మేటివ్ అసెస్‌మెంట్1 (ఎస్ఏ1) పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. అదే సమయంలో దసరా సెలవుల తేదీలను కూడా ప్రకటించింది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు పరీక్షల నిర్వహణకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకునే అవకాశం లభించింది.

➤ మిగతా 2వ పేజీలో..

తెలంగాణలో సెమీకండక్టర్ పెట్టుబడుల ఆసక్తి



– ముఖ్యమంత్రితో సింగపూర్ ప్రతినిధుల భేటీ

– పారిశ్రామిక పెట్టుబడులపై విస్తృత చర్చలు

– ఇన్వెస్ట్ తెలంగాణ సదస్సుకు ఆహ్వానం

– సెమీకండక్టర్ పరిశ్రమపై సానుకూల సంకేతాలు

02

సర్పంచుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

– పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్

– గ్రామ పంచాయతీ నిధుల ఫ్రీజింగ్ ఎత్తివేయాలన్న శ్రీనివాస్ గౌడ్

– సర్పంచుల గౌరవ వేతనం పెంచాలని విజ్ఞప్తి

– సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరిక

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (అక్షరం న్యూస్)

సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, గ్రామ పంచాయతీల నిధులను ఫ్రీజ్ చేయకుండా వినియోగానికి అవకాశం కల్పించాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ2026 ఆధ్వర్యంలో నిర్వహించిన సర్పంచుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

తెలంగాణలో సెమీకండక్టర్ పెట్టుబడుల ఆసక్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 16

(అక్షరం న్యూస్)

తెలంగాణలో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటు చేసే అవకాశాలపై సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖకు చెందిన ఇంధనవాణిజ్య విభాగం ఆసక్తి వ్యక్తం చేసింది. సింగపూర్ మినిస్ట్రీ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ పర్మనెంట్ సెక్రటరీ ఆగస్టీన్ లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమై పారిశ్రామిక పెట్టుబడులు, ఆర్థిక భాగస్వామ్య అవకాశాలపై చర్చలు జరిపింది. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం, పారిశ్రామిక విధానాలు, మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి సమగ్రంగా వివరించారు. సమావేశంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక పరమైన సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని, అవసరమైన అనుమతులు, మౌలిక వసతులు, విధాన పరమైన ప్రోత్సాహకాలను వేగంగా అందిస్తామని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశ్రమలను

మొదటిపేజీ తరువాయి

ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని వివరించారు. ఈ సందర్భంగా డిసెంబర్‌లో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆగస్టీన్ లీని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పరిశ్రమల ప్రతినిధులు, ఆర్థిక సంస్థలకు తెలంగాణను ప్రముఖ పెట్టుబడి గమ్యస్థానంగా పరిచయం చేయడమే ఈ సదస్సు లక్ష్యమని పేర్కొన్నారు. సింగపూర్ సంస్థలు ఈ వేదికను వినియోగించుకుని రాష్ట్రంలోని అవకాశాలను పరిశీలించాలని కోరారు.మూసీ పునరుజ్జీవన ప్రణాళికలు, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కార్యక్రమాలను కూడా ముఖ్యమంత్రి ప్రతినిధి బృందానికి వివరించారు. తొలి దశలో మూసీ, ఈసా నదుల సంగమ ప్రాంతం నుంచి గాంధీ సరోవర్ వరకు పునరుజ్జీవన పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధితో పాటు రాత్రి ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించే ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. హైదరాబాద్‌ను పర్యాటక కేంద్రంగా మాత్రమే కాకుండా ప్రపంచ స్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీని పర్యావరణహిత నెట్-జీరో నగరంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఇప్పటికే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, ఎంఐటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వంటి అంతర్జాతీయ విద్యాసంస్థలు తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు అంగీకరించిన విషయాన్ని ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. విద్య, పరిశోధన, సాంకేతిక రంగాల్లో హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలపై సానుకూలంగా స్పందించిన సింగపూర్ ప్రతినిధి బృందం సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటు చేసే అంశాన్ని అనుకూలంగా పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, సింగపూర్ మినిస్ట్రీ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ దక్షిణాసియా సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ చోంగ్, సింగపూర్ కాన్సుల్ జనరల్ విలియం చిక్ తదితరులు పాల్గొన్నారు. ఈ చర్చలు తెలంగాణలో అధునాతన సాంకేతిక పరిశ్రమల పెట్టుబడులకు కొత్త అవకాశాలు తెరచే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

సస్పెన్షన్‌పై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (అక్షరం న్యూస్)

అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేకనే తమను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయకుండా అడ్డుకోవడానికే ఈ చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. సస్పెన్షన్ ఎత్తివేస్తే ప్రభుత్వ వైఖరిని ఆధారాలతో సహా సభలో బయటపెడతామని ఇప్పటికే చెప్పామని హరీశ్‌రావు గుర్తు చేశారు. అయినప్పటికీ తమపై విధించిన సస్పెన్షన్‌ను ప్రభుత్వం ఎత్తివేయకపోవడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని అన్నారు. ప్రజల తరపున ప్రశ్నలు లేవనెత్తే ప్రతిపక్ష స్వరాన్ని అణిచివేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ ప్రశ్నలను ఎదుర్కొనే పరిస్థితిలో లేరని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వ పనితీరు, వివిధ అంశాలపై తాము లేవనెత్తబోయే విషయాలు బయటకు రాకుండా ఉండేందుకే తమను సభకు దూరం చేశారని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్ష పాత్రను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పెద్దలకు సంబంధించిన అంశాలపై తాము మాట్లాడతామని చెప్పిన తర్వాతే సస్పెన్షన్ కొనసాగించారని హరీశ్‌రావు ఆరోపించారు. తమ వద్ద ఉన్న సమాచారం బయటకు వస్తుందనే భయంతోనే ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియకుండా చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. అసెంబ్లీ ప్రజాస్వామ్య చర్చలకు వేదిక కావాలని, ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. విభిన్న అభిప్రాయాలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ప్రజల తరపున తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసి సభా కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత అధికార పక్షంపై ఉందని ఆయన అన్నారు.

మొదటిపేజీ తరువాయి

22ఏ భూముల సమస్యలు పరిష్కారం చేస్తాం

హైదరాబాద్, సెప్టెంబర్ 16

(అక్షరం న్యూస్)

రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న నిరుపేదల ఆస్తుల సమస్యలకు 30 రోజుల్లోగా న్యాయం జరిగేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటించారు. 22ఏ నిషేధిత జాబితాకు సంబంధించిన వివాదాల పరిష్కారం కోసం సీసీఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శి, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులతో కూడిన హైపవర్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. న్యాయబద్ధమైన అంశాల్లో పేదలకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 22ఏ నిషేధిత జాబితాపై జరిగిన స్వల్పకాలిక చర్చకు సమాధానంగా ముఖ్యమంత్రి భూముల చట్టాల చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. నిజాం పాలన కాలం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటువరకు భూ చట్టాల్లో జరిగిన మార్పులు, వాటి ప్రభావాన్ని సభ

దృష్టికి తీసుకువచ్చారు. భూముల రికార్డులు, యాజమాన్య హక్కులు, నిషేధిత జాబితాలకు సంబంధించిన సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూములకు సంబంధించి కొత్త విధానాన్ని తీసుకురానున్నట్లు సీఎం ప్రకటించారు. పాక్షికంగా క్రమబద్ధీకరించిన, క్రమబద్ధీకరణ పొందని కాలనీల సమస్యలను పరిష్కరించడంతో పాటు పాత, కొత్త దరఖాస్తులన్నింటికీ వర్తించే విధంగా పథకాన్ని రూపొందించనున్నట్లు తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్, క్రమబద్ధీకరణ ప్రక్రియలను ఏకకాలంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. అధీకృత లేఅవుట్లలోని ప్రభుత్వ భూములు, సింగరేణి బొగ్గు గని ప్రాంతాల భూములు, జీవో నంబర్ 59, జీవో నంబర్ 118కు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థలు, కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పెండింగ్ దరఖాస్తులన్నింటినీ నిర్దిష్ట గడువులో పరిష్కరించి అర్హత కలిగిన ఆస్తులను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు.అసైన్డ్ భూముల్లో నిర్మించిన గృహాలు, ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన ఇళ్ల అంశాలపై సమగ్ర న్యాయపరమైన సమీక్ష చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. లబ్ధిదారుల సొంత స్థలాల్లో నిర్మించిన ఇళ్లకు ఐదేళ్ల గడువు పూర్తయిన తర్వాత క్రయవిక్రయాలకు అనుమతి కల్పిస్తామని పేర్కొన్నారు. అలాగే నాలా రుసుములు చెల్లించని ప్రైవేటు పట్టా భూముల విషయంలో కూడా ప్రత్యేక విధానం అమలు చేయనున్నట్లు వివరించారు.ప్రభుత్వ భూముల్లో ఏర్పడిన అనధికార లేఅవుట్లు, కాలనీలు, సికింద్రాబాద్ పరిధిలోని లీజ్ హోల్డ్ ఆస్తులు, స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనికులు, భూదాన్ భూములకు సంబంధించిన అంశాలపై కూడా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు సీఎం వెల్లడించారు. సమగ్ర భూ సమీకరణ విధానం ద్వారా భూములు, వనరులను సమీకరించి బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి ఇది కీలక అడుగుగా నిలుస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే

కేవలం తనపైనే కాకుండా, అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రస్తావించిన 'గుంటనక్క'తో పాటు కేసీఆర్ ఫాంహౌస్‌లోని సీఎం గూఢచారి, నవీన్ రావు, కొండల్ రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్ రెడ్డి, రామేశ్వర్ రావు, ప్రతిమ శ్రీనివాస్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి తదితరులందరి భూములపై సమగ్ర విచారణ జరిపించాలని కవిత డిమాండ్ చేశారు. 'గుంపు మేస్త్రీ – గుంటనక్క' ముమ్మాటికీ కలిసే ఉన్నారని ఈ సందర్భంగా కవిత వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కానీ, ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించిన దానికంటే గజం భూమి అదనంగా ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలు, కవిత సవాల్‌తో రాష్ట్ర రాజకీయాల్లో భూముల వివాదం మరింత వేడెక్కింది.

మొదటిపేజీ తరువాయి

పొంగులేటిపై హక్కుల ఉల్లంఘన నోటీసు

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (అక్షరం న్యూస్)

ఈ నెల 12న శాసనసభలో తమపై కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసత్య ఆరోపణలని పేర్కొంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మరియు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. ఈ మేరకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి విడివిడిగా పిటిషన్లు సమర్పించినట్లు సమాచారం. సభలో చేసిన వ్యాఖ్యలు తమ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది.శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమని, వాటిని సభా రికార్డుల నుంచి తొలగించాలని కూడా కోరినట్లు సమాచారం. సభా హక్కులను ఉల్లంఘించే విధంగా తప్పుడు సమాచారాన్ని సభలో ప్రస్తావించారని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరినట్లు బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ అంశంపై స్పీకర్ కార్యాలయం పరిశీలన చేపట్టే అవకాశం ఉంది. పిటిషన్లలో పొందుపరిచిన అంశాలు, సభా రికార్డులు, సంబంధిత వివరాలను పరిశీలించిన అనంతరం తదుపరి నిర్ణయం తీసుకునే అవకాశముంది. శాసనసభలో జరిగిన ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మరోసారి మాటల యుద్ధానికి దారితీసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మొదటిపేజీ తరువాయి

హరీశ్‌రావుపై పొంగులేటి ప్రశ్నల వర్షం

హైదరాబాద్, సెప్టెంబర్ 16

(అక్షరం న్యూస్)

మాజీ మంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని పేర్కొంటూ, అలాంటి పరిస్థితుల్లో హరీశ్‌రావు కుటుంబానికి సంబంధించిన భూముల రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని ప్రశ్నించారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లాడిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ఓసీ ఇచ్చిందన్న హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి, అసైన్డ్ భూములకు అనుమతులు ఇవ్వడం చట్టబద్ధం కాదని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వం అలాంటి నిర్ణయం తీసుకున్నా అది తప్పేనని స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసి కూడా ఇప్పుడు ప్రశ్నలు లేవనెత్తడం సరైందేనా అని హరీశ్‌రావును ఉద్దేశించి వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్ఓసీ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. ఈ అంశంపై కూడా ప్రభుత్వం పరిశీలన జరుపుతోందని తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్ విషయంలో చట్టవిరుద్ధ చర్యలు జరిగితే వాటిపై చర్యలు తప్పవని పేర్కొన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్‌కు సంబంధించిన భూముల వ్యవహారాన్ని కూడా మంత్రి ప్రస్తావించారు. నిషేధిత భూములకు సంబంధించి హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ జరిగినట్లు ఆరోపించారు. ప్రభుత్వ భూములను ఏ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని మరోసారి స్పష్టం చేశారు.22ఏ నిషేధిత భూముల జాబితాపై కూడా మంత్రి కీలక వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం ఆ జాబితాలో ఉన్న భూముల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పట్టా భూములని, మిగిలినవి ప్రభుత్వ భూములేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలను తొలగించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించామని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ వ్యవహారాలపై పూర్తి వివరాలను త్వరలోనే ప్రజల ముందుకు తీసుకువస్తామని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. 22ఏ భూముల అంశంపై ప్రభుత్వం సమగ్ర పరిశీలన నిర్వహిస్తోందని, అవసరమైన నిర్ణయాలను త్వరలో ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. కాగా, ఇవన్నీ మంత్రి పొంగులేటి చేసిన ఆరోపణలు, వ్యాఖ్యలేనని, సంబంధిత వ్యక్తుల స్పందన వెలువడాల్సి ఉంది.

మొదటిపేజీ తరువాయి

అక్టోబర్ 10 నుంచి దసరా సెలవులు

హైదరాబాద్, సెప్టెంబర్ 16(అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు విద్యాశాఖ కీలక ప్రకటన చేసింది. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం సమ్మేటివ్ అసెస్‌మెంట్1 (ఎస్ఏ1) పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. అదే సమయంలో దసరా సెలవుల తేదీలను కూడా ప్రకటించింది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు పరీక్షల నిర్వహణకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకునే అవకాశం లభించింది. విద్యాశాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 1వ తేదీ నుంచి అక్టోబర్ 9వ తేదీ వరకు ఎస్ఏ1 పరీక్షలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఆదర్శ, సంక్షేమ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులందరికీ ఈ షెడ్యూల్ వర్తించనుంది. పరీక్షల అనంతరం విద్యార్థులకు దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 10వ తేదీ నుంచి అక్టోబర్ 22వ తేదీ వరకు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. పండుగ వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడిపేందుకు విద్యార్థులకు ఈ విరామం ఉపయోగపడనుంది. సెలవులు ముగిసిన అనంతరం పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. పరీక్షల నిర్వహణలో సౌలభ్యం కోసం తరగతుల వారీగా వేర్వేరు సమయాలను నిర్ణయించారు. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు.

మొదటిపేజీ తరువాయి

ఉద్యాన పంటలకు రూ.1000 కోట్ల ప్రోత్సాహం

.

అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఈ విషయాలను వివరించారు. వ్యవసాయ రంగంలో వైవిధ్యీకరణకు ఉద్యాన పంటలు కీలకమని మంత్రి పేర్కొన్నారు. సంప్రదాయ పంటలతో పాటు పండ్లు, కూరగాయలు, పూలు, సుగంధ ద్రవ్యాల సాగును ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సాగు విస్తరణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు సాంకేతిక సహాయం, నాణ్యమైన నాట్ల పంపిణీ, సాగునీటి వసతుల కల్పన, ఆధునిక పద్ధతుల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. పామాయిల్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. పామాయిల్ రైతులకు మార్కెట్ సౌకర్యాలు కల్పించడంతో పాటు శుద్ధి కర్మాగారాల ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. దీంతో రైతులకు మెరుగైన ధరలు లభించడమే కాకుండా పరిశ్రమల అభివృద్ధికి కూడా ఊతం లభిస్తుందని అన్నారు.

వరదల నివారణకు చెరువులే రక్షణ: రంగనాథ్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని సహజ నీటి వనరులు, చెరువులు ఆక్రమణలకు గురవుతున్నాయని తెలిపారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఉపగ్రహ చిత్రాల ప్రకారం నగరంలోని 69 శాతం చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని వెల్లడించారు. చెరువులను పరిరక్షిస్తే వరదల ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. అందుకే చెరువుల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తర్వాత స్పందించే విధానానికి భిన్నంగా, ముందస్తు నివారణ చర్యలే హైడ్రా ప్రధాన లక్ష్యమని కమిషనర్ వివరించారు. పర్యావరణ పరిరక్షణ ద్వారా ప్రకృతి విపత్తులకు అవకాశమే లేకుండా చూడాలని హైడ్రా కృషి చేస్తోందన్నారు. భారీ వర్షాల సమయంలో వరద నీరు నాలాల ద్వారా చెరువులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాలాలు, చెరువుల అభివృద్ధి వల్ల వరదలను నియంత్రించవచ్చని ఇప్పటికే పలు ప్రాంతాల్లో రుజువైందని రంగనాథ్ పేర్కొన్నారు. నగరాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు నీటి పారుదల వ్యవస్థలను బలోపేతం చేయడం అత్యవసరమని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. అక్రమ నిర్మాణాలు కూడా మానవసృష్టి వైపరీత్యాలకు కారణమవుతున్నాయని హైడ్రా కమిషనర్ హెచ్చరించారు. చిన్న స్థలాల్లో అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతోందన్నారు.

దివ్యాంగ బాలబాలికలకు మండల స్థాయి క్రీడా పోటీలు

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -16(అక్షరం న్యూస్)

ముస్తాబాదు మండలకేంద్రం లోని ఎం ఆర్ సి నందు బుధవారం రోజున దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులకు ప్రాథమిక స్థాయి, సెకండరీ స్థాయి స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించారు గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారీ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల విద్యాధికారి అంబటి రవీందర్ ,ఐఈఆర్పి గౌతమి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎం ఆర్ సి సిబ్బంది శ్రీకాంత్ రెడ్డి రాజేందర్,రమణ దేవి, తదితరులు పాల్గొన్నారు.



గట్టి సంకల్పానికి సై.. మట్టి గణపతికి జై

ఆదర్శంగా నిలుస్తున్న స్నేహ శీల యూత్

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -16(అక్షరం న్యూస్)

భక్తి బాధ్యత కలిస్తే పర్యావరణానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది ఈ సంకల్పం తో ముస్తాబాద్ మండల కేంద్రం లోని స్నేహ శీల యూత్ 8సంవత్సరా ల నుండి మట్టి గణనాథుని నెల కొల్పి, పూజలు నిర్వహిస్తూ, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారువారు మాట్లాడుతూ...తాము పర్యావరణ పరిరక్షణ లో భాగంగానే ప్రతి ఏడాది మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో కాలుష్యం ను పెంచడమే తప్ప ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. అలాగే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నిమజ్జనం చేయడం ద్వారా జలచరాల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. అందుకే మట్టి గణపతి ని నెలకొల్పు తున్నామని తెలిపారు



శ్రమకు గౌరవం.. కార్మికుడే సృష్టికర్త

సెప్టెంబర్ 17ను జాతీయ కార్మిక దినోత్సవంగా గుర్తించాలి

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :



సృష్టిలో మొట్టమొదటి కార్మికుడిగా, దేవశిల్పిగా భగవాన్ విశ్వకర్మను భారతీయ సంప్రదాయంలో కొలుస్తారని భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు, బిపిటియంయం అఖిల భారత ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి పేర్కొన్నారు. సెప్టెంబర్ 17న నిర్వహించే విశ్వకర్మ జయంతిని జాతీయ కార్మిక దినోత్సవంగా అధికారికంగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.విశ్వకర్మను కేవలం ఒక వర్గానికి పరిమితం చేయకుండా శ్రమ, సృజన, నైపుణ్యం, నిర్మాణానికి ప్రతీకగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. వేద, పురాణ సంప్రదాయాల్లో విశ్వకర్మకు విశిష్ట స్థానం ఉందని, దేవతల కోసం నగరాలు, భవనాలు, ఆయుధాలు, అద్భుత నిర్మాణాలను రూపొందించిన దేవశిల్పిగా ఆయనను పురాణాలు వర్ణిస్తున్నాయని తెలిపారు. లంక, ద్వారక, ఇంద్రప్రస్థం, హస్తినాపురం వంటి నగరాలతో పాటు శివుని త్రిశూలం, విష్ణువు సుదర్శన చక్రం, ఇంద్రుడి వజ్రాయుధం, కుబేరుడి పుష్పక విమానం వంటి వాటితో విశ్వకర్మ పేరు అనుబంధమై ఉందన్నారు. జగన్నాథ పూరీ విగ్రహ నిర్మాణంతోనూ ఆయనకు సంబంధం ఉన్నట్లు పురాణ కథనాలు ఉన్నాయని పేర్కొన్నారు.విశ్వకర్మ ఆరాధనలో పని, నైపుణ్యం, పనిముట్లు, ఉత్పత్తికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. అందుకే ఫ్యాక్టరీలు, వర్క్‌షాప్‌లు, గ్యారేజీలు, పరిశ్రమలు, వివిధ పని ప్రదేశాల్లో యంత్రాలు, పనిముట్లకు పూజలు నిర్వహించే సంప్రదాయం కొనసాగుతోందన్నారు. శ్రమను గౌరవించడం అంటే కార్మికుడిని గౌరవించడమేనని రవిశంకర్ అల్లూరి అన్నారు.భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా జెండా ఆవిష్కరణలు, కార్మిక ర్యాలీలు, సభలు, అవగాహన కార్యక్రమాలు, పరిశ్రమలు, వర్క్‌షాప్‌లలో విశ్వకర్మ పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దేశ నిర్మాణంలో కార్మికుల శ్రమ, నైపుణ్యం, ఉత్పాదకత, సేవలను గుర్తిస్తూ సెప్టెంబర్ 17ను జాతీయ కార్మిక దినోత్సవంగా ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుడే సృష్టికర్త.. శ్రమే ఆరాధన.. నైపుణ్యమే దేశ సంపద.. పనిముట్టే కార్మికుడి శక్తి అనే భావనను సమాజంలో మరింత బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రమకు గౌరవం, కార్మికుడికి గౌరవం అనే సందేశంతో విశ్వకర్మ జయంతిని నిర్వహించాలని కోరారు.

విద్య పెరిగి వివేకం తగ్గుతోంది !

- అక్షరాలు పెరిగాయి
- ఆలోచనలు తగ్గాయి
- సమాజంలో పెరుగుతున్న మూఢనమ్మకాలు
- రేపటి సమాజానికి ఏమి నేర్పుతున్నాం.?

సమాజం అభివృద్ధి చెందుతోందని చెప్పుకునే ప్రతి సందర్భంలోనూ మనం అక్షరాస్యత శాతాన్ని ఎంతో గర్వంగా ప్రస్తావిస్తాం. ఉన్నత విద్య, సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచ స్థాయి అవకాశాలు. ఇవన్నీ మన పురోగతికి సూచికలుగా నిలుస్తున్నాయి. అయితే 'విద్య పెరిగిన కొద్దీ వివేకం కూడా పెరుగుతోందా? లేక చదువుకున్న వారిలోనే మూఢనమ్మకస్తుల సంఖ్య పెరుగుతోందా?' అనే సందేహం కలుగుతుంది. అందుకు కారణం మన సమాజపు పరిస్థితులు. చదువుకు, మూఢనమ్మకాలకు మధ్య అసలు వ్యత్యాసమే లేనట్లుగా జరుగుతున్న కొన్నిపరిణామాలు విస్తుగొలుపేలా ఉంటున్నాయి. మతం పేరుతో అంధకారపు మూఢత్వాలను పెంచి పోషిస్తూ సమాజంలో ఒక ప్రమాదకరమైన ఒరవడిని సృష్టిస్తున్నారు. ఆధ్యాత్మికత పేరుతో పెద్ద పెద్ద ఆశ్రమాలు కట్టుకుని తమను తాము ఆధ్యాత్మిక గురువులుగా స్వయం ప్రకటిత బాబా ల ముసుగు లో ఆర్థిక మోసాలు, అక్రమ ఆస్తుల సేకరణ వంటి తీవ్రమైన నేరాలు చేస్తూ రాజకీయ నాయకుల అండ తో సమాజం లో పేరుగాంచిన ఆధ్యాత్మిక గురువులు గా కోన సాగుతున్నారు. వేల కోట్ల ఆస్తులు, పెద్ద అనుచర గణం, తో పాటు రాష్ట్ర, కేంద్ర స్థాయి నాయకుల దర్శనాల తో ఇలాంటి స్వయం ప్రకటిత బాబాలు ఒక రకంగా మార్కెటింగ్ చేసుకుంటున్నారు. వీరు చేసే హడావిడి చూస్తున్న సామాన్య జనానికి వీరేదో మహానుభావులనే భావనా కలుగడం సహజం. ఇంకేముంది భక్తుల రద్దీ, ఫుల్లుగా ప్రచారాలు. వీరున్న ప్రాంతం లో వీరికి ఎక్కువగా ఫాలోయింగ్ ఉండటం తో రాజకీయ నాయకులతో సాన్నిహిత్యం పెరగడం తో వీరి మధ్య ఇంటర్నల్ కోఆపరేషన్ పెరగడం తో రాజకీయ అండ మెండుగా ఉంటుంది. బాబా రామ్ రహీమ్,తో పాటు జైలు పాలైన ఎందరో బాబా ల ఎపిసోడ్ ఇలాగే ఉండేధి. బాగోతాలు బయట పడనంత వరకు వీరు దోచుకుంటూనే ఉంటారు. ఎక్కడో ఒక చోట ఇరుక్కోవడం తో వీరి బండారం బయట పడగానే వీరు విదేశాలకు జంప్ అవుతారు. ఇలాంటి ఘటనలు జరిగిన తర్వాత కొంతకాలం చర్చ జరగడం ఆ తర్వాత అంతా సద్దుమణిగి పోవడం జరుగుతూ ఉంటుంది. కొన్నాళ్ళ తర్వాత మళ్లీ అదే తంతు,మరో కొత్త బాబా మార్కెట్ లోకి రావడం జనాలు అందరూ అటువైపు మళ్లించ బడటం, అదే అంధ విశ్వాసాన్ని కొనసాగించడం మన సమాజంలో సాధారణంగా మారింది. కొన్ని చోట్ల ఈ బాబా లు రియల్ ఎస్టేట్ రంగాన్ని కూడ ప్రభావితం చేయడాన్ని చూడవచ్చు, రియల్ ఎస్టేట్ రంగానికి వీరు ప్రచారాలు చేయడం కూడ సాధారణ విషయం అయ్యింది. ఈ హడావిడి,ఈ పెద్ద పెద్ద హోర్డింగులు,ప్రచారాల హోరు, నాయకుల దర్శనాలు ఇవన్నీ ఆధ్యాత్మికతకు ప్రమాణాలు కావనే విషయం ముఖ్యంగా సామాన్య జనం అర్థం చేసుకోవాలి. దైవిక గ్రంథాల జ్ఞానం లేని నేర చరిత్ర కలిగిన వ్యక్తులను దేవుళ్ల స్థాయికి చేర్చడం, అమాయకత్వానికి పరాకాష్ట. నిజమైన ఆధ్యాత్మికత మనిషిని మరింత వినయవంతుడిగా, బాధ్యతగల పౌరుడిగా, సేవాభావం కలిగిన వ్యక్తిగా తీర్చిదిద్దాలి. కానీ ఇక్కడ దానికి విరుద్ధంగా జరుగుతోంది. జనాలు వారిని గుడ్డిగా అనుసరించడం ఆధ్యాత్మికత కాదని, అది మనిషి ఆలోచనా శక్తిని బలహీనపరిచే మూర్ఖత్వమని గ్రహించలేకపోతున్నారు. పైగా వీరు ప్రశ్నించకూడదనే సంస్కృతిను పెంచి పోషిస్తున్నారు, ఆధ్యాత్మికత ముసుగులో చేసే మోసాన్ని కూడా 'భక్తి' అని సమర్థించుకోవడం మన సమాజ దుర్భాగ్యం. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన కేరళలోని ఎలంతూర్ గ్రామంలో అక్టోబర్ 2022లో జరిగిన నరబలి ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయి సంపద కలగాలనే మూఢ నమ్మకంతో దంపతులు ఒక మాంత్రికుడి మాటలు నమ్మి ఇద్దరు మహిళలను దారుణంగా బలి ఇచ్చారు. వారిని చిత్రహింసలు పెట్టి చంపి, శరీరాలను ముక్కలుగా నరికి పాతిపెట్టారు. అలాగే తాము త్వరగా ధనవంతులు కావాలనే పిచ్చి ఆలోచనతో దిల్లీలోని లోధి కాలనీలో ఆరు ఏళ్ల బాలుడి గొంతు కోసి



బలి ఇచ్చారు ఇద్దరు కూలీలు. ప్రసిద్ధ కామాఖ్య ఆలయ సమీపంలో తన సోదరుడి ఆత్మశాంతి కోసం, దేవిని ప్రసన్నం చేసుకోవడానికి ఒక మహిళ తల నరికి బలి ఇచ్చిన దారుణ ఘటన వెనుక ఉన్న నరబలి కోణాన్ని పోలీసులు మూడేళ్ల తర్వాత వెలికితీశారు. వరంగల్ జిల్లాలో మరో దారుణ సంఘటన సంచలనం రేపింది. సమాజంలో మంచి ఉద్యోగం, లక్షల్లో జీతం సంపాదించే ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, ఏకంగా 'స్వర్గానికి ఉత్తరాలు' పంపుతానంటూ నమ్మించిన ఒక దర్గా' బాబా మాయ మాటలు నమ్మి, రూ. 2 లక్షలు సమర్పించుకుని దారుణంగా మోసపోయిన విషయం వెలుగులోకి వచ్చింధి. ప్రజలు ఆకలితో అలమటిస్తూ మోసపోతుండగా, ఈ బాబా లు ఏసీ గదిలో కూర్చుని కోట్లలో వ్యాపారం చేస్తున్నారు. పేదరికం తో విసిగి వేసారిన పేద ప్రజలు ఏదో కరిష్మా' జరుగుతుందనే భ్రమలో ఈ బాబా లను నమ్ముకుని గంపేడంత ఆశ తో అప్పు చేసి మరీ ఏదో దూర ప్రదేశాలనుంచి వస్తారు. గంటల తరబడి లైన్ ల లో నిలబడి వీరి దర్శనం కోసం, సలహాల కోసం ఎదురుచూస్తారు. ఈ అమాయక పేద ప్రజలను దారుణంగా వంచిస్తూ ఏవో పిచ్చిసాకులు, సలహాలు ఇచ్చి వీరిని వెనక్కి పంపించడం జరుగుతుంది. ఈ తాంతంగం అంతా సోషల్ మీడియా ద్వారా ,టి.వి. మాధ్యమాల ద్వారా ప్రసారాలు చేసి తమకున్న గొప్ప తనాన్ని ప్రచారం చేసుకోవడం మనం చూస్తున్నాం. పెరుగుతున్న ఈ అంధత్వానికి నిరక్షరాస్యత ఒక్కటే కారణం కాదు. కొందరు ఉన్నత విద్యావంతులు, సాంకేతిక నిపుణులు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు హేతుబద్ధ ఆలోచన కంటే అంధ విశ్వాసాన్నే నమ్ముతున్నారు. కేవలం డిగ్రీలు పెరగడం ఒక్కటే విజ్ఞానానికి, వివేకానికి హామీ కాదని దీన్నిబట్టి అర్థమవుతోంది. మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛను కల్పించింది. అదే సమయంలో శాస్త్రీయ దృక్పథం, మానవతావాదం, పరిశోధనా మనస్తత్వాన్ని పెంపొందించుకోవడాన్ని ప్రాథమిక విధిగా పేర్కొంది. ఈ రెండింటి మధ్య సంఘర్షణ అవసరం లేదు. విశ్వాసం అనేది వ్యక్తిగత హక్కు, కానీ విశ్వాసం పేరుతో మోసం, ద్వేషం, హింస లేదా నేరాలకు మౌన మద్దతు ఇవ్వడం ప్రజాస్వామ్య సమాజానికే ముప్పు. 'నిజమైన ప్రమాదం మతంలో లేదు, మతోన్మాదంలో ఉంది'. విశ్వాసంలో లేదు, ప్రశ్నించలేని అంధ విశ్వాసంలో ఉంది. ఆధ్యాత్మికతలో లేదు, మోస పూరిత వ్యక్తి పూజలో ఉంది. ఈ తేడాను సమాజం ఎంత త్వరగా గుర్తిస్తే అంత త్వరగా మన సంస్కృతి బలపడుతుంది. ఈ అంధ విశ్వాసాల సంస్కృతి ఏ ఒక్క మతానికో, వర్గానికో పరిమితం కాలేదు. అన్ని మతాల్లోనూ, వర్గాల్లోనూ విస్తరించింది. పూజా స్థలాల మాటున,దర్గాల మాటున, అమాయకులను దోచుకునే ముఠాలు సిద్ధంగా ఉంటున్నాయి. వారి జీవనోపాధి కోసం ఇలాంటి భయాలను, నమ్మకాలను ప్రోత్సహిస్తున్నారు. జనాలు ఈ విశయాలను అర్థం చేసుకోలేక పోతున్నారు. విద్య అనేది కేవలం ఉపాధి సాధనం మాత్రమే కాదు, అది ఆలోచించే శక్తిని, నిజానిజాలను తార్కికంగా పరిశీలించే సామర్థ్యాన్ని ఇస్తుంది. చదువుకున్న సమాజం కూడా మూఢనమ్మకాల బంధనంలో చిక్కుకుంటే అది అభివృద్ధి అనిపించుకోదు. ప్రతి తరం తన తర్వాతి తరానికి ఆస్తులను మాత్రమే కాదు, వివేకాన్ని కూడా వారసత్వంగా అందించాలి. ప్రశ్నించే మనస్తత్వం, శాస్త్రీయ దృక్పథం, మానవత్వం అనే ఈ మూడు విలువల పైనే సమాజ పురోగతి ఆధారపడి ఉంటుంది. లేకపోతే సాంకేతికంగా ఎంత ముందుకు వెళ్లినా, ఆలోచనల్లో మాత్రం మధ్యయుగాల నాటి అంధకారంలోనే ఉండిపోతాం.

(మహమ్మద్ యూసుఫ్ అలీ)

వీర తెలంగాణ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 16: అక్షరం న్యూస్:

వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి విమర్శించారు. పెంచికల్ దిన్నలో నిర్వహించిన సాయుధ పోరాట వారోత్సవాల్లో అమరవీరుల స్తూపాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన ఈ పోరాటంలో వేలాది మంది ప్రాణత్యాగం చేశారని తెలిపారు. చరిత్రను వక్రీకరించకుండా అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.



ఈపీఎఫ్ వేతన పరిమితి పెంపుపై బి ఎం ఎస్ హర్షం

జ్యోతినగర్, ఎన్టీపీసీ:



ఉద్యోగుల భవిష్యనిధి వేతన పరిమితిని నెలకు రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచుతూ కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని బి ఎం ఎస్ అనుబంధ ఎన్టీపీసీ కార్మిక సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ త్రిదండపాని శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.భారతీయ మజ్దూర్ సంఘ్ ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్న డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం ద్వారా లక్షలాది మంది కార్మికులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం సామాజిక భద్రత పరిధిని మరింత విస్తృతం చేయడంతో పాటు, అదనపు కార్మికులను ఉద్యోగుల భవిష్యనిధి పథకం పరిధిలోకి తీసుకురావడానికి దోహదపడుతుందన్నారు. విశ్వకర్మ జయంతిని జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకునే సెప్టెంబర్ 17, 2026 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రావడం కార్మిక వర్గానికి మరింత ఆనందదాయకమని తెలిపారు. ఉద్యోగుల భవిష్యనిధి ద్వారా కార్మికులకు మెరుగైన పదవీ విరమణ ప్రయోజనాలు, భవిష్యత్తులో మరింత బలమైన సామాజిక భద్రత లభించే అవకాశం ఉంటుందన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఉద్యోగుల సామాజిక భద్రతను బలోపేతం చేసే ఈ నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి, కేంద్ర కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి, కేంద్ర మంత్రివర్గానికి భారతీయ మజ్దూర్ సంఘ్ తరపున, కార్మికుల తరపున త్రిదండపాని శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

యూపీఐ లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు విధించొద్దు

ప్రజలపై డిజిటల్ చెల్లింపుల భారం మోపొద్దు

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 16

పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :

యూపీఐ ద్వారా జరుగుతున్న సాధారణ డిజిటల్ చెల్లింపులపై భవిష్యత్తులో ఎలాంటి రుసుములు విధించరాదని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు నిత్య జీవితంలో యూపీఐ చెల్లింపులను వినియోగిస్తున్నారని తెలిపారు. చిన్న వ్యాపారులు, చిరు ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు, సామాన్య ప్రజలకు యూపీఐ సులభమైన చెల్లింపు విధానంగా మారిందన్నారు. ఇలాంటి సమయంలో యూపీఐ లావాదేవీలపై ఎలాంటి రుసుములు విధించినా సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారులపై అదనపు ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తున్నామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ప్రజలపై అదనపు రుసుముల భారం మోపే విధానాలను అనుసరించకూడదన్నారు. ప్రస్తుతం బ్యాంకు ఖాతా నుంచి బ్యాంకు ఖాతాకు జరిగే సాధారణ యూపీఐ లావాదేవీలు వినియోగదారులు, వ్యాపారులకు ఉచితంగానే ఉన్నాయని జాతీయ చెల్లింపుల సంస్థ స్పష్టం చేసిందన్నారు. ఉచిత యూపీఐ సేవలను కొనసాగించడంతో పాటు భవిష్యత్తులో వినియోగదారులు, చిన్న వ్యాపారులపై ఎలాంటి యూపీఐ రుసుములు విధించబోమని కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాధారణ యూపీఐ లావాదేవీలపై ఎలాంటి రుసుములు విధించకూడదని, యూపీఐ వినియోగించే సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారం మోపరాదని కోరారు. చిన్న వ్యాపారులపై యూపీఐ సంబంధిత లావాదేవీల ఖర్చులను బలవంతంగా మోపకూడదని, డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను ప్రజలకు మరింత అందుబాటులోకి, పారదర్శకంగా తీసుకురావాలని సూచించారు. యూపీఐ సేవలను ప్రైవేటు సంస్థల లాభాల కోసం కాకుండా ప్రజా ప్రయోజనాల కోసం కొనసాగించాలని డిమాండ్ చేశారు. యూపీఐ రుసుములకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత

- బయట మందులు కొనాల్సి వస్తోందంటున్న రోగులు..

- తక్షణమే సరఫరా చేయాలని డిమాండ్

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :



గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అవసరమైన మందులు అందుబాటులో లేక పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి వందలాది మంది వైద్యం కోసం వస్తున్నారని, ఉచిత వైద్యం అందుతున్నప్పటికీ వైద్యులు సూచించిన మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం ఆందోళన కరమన్నారు. ఈ సందర్భంగా ఈదునూరి నర్సింగ్ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు ప్రైవేటు ఆసుపత్రుల్లో వేలాది రూపాయలు ఖర్చు చేసి వైద్యం చేయించుకోలేక ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు రాసిన అనంతరం ఆసుపత్రిలో అన్ని మందులు లభించకపోవడంతో కొన్నింటిని మాత్రమే ఇచ్చి, మిగిలిన మందులను బయట కొనుగోలు చేసుకోవాలని సూచిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో గత్యంతరం లేక రోగులు బయట మందుల దుకాణాల్లో మందులు కొనుగోలు చేయాల్సి వస్తోందని, ఇది ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారంగా మారుతోందన్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధులతో చికిత్స పొందుతున్న రోగులకు మందుల కొరత మరింత ఇబ్బందికరంగా మారుతోందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సూచించిన అన్ని రకాల అవసరమైన మందులు నిరంతరం అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈదునూరి నర్సింగ్ డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అవసరమైన మందులను సరఫరా చేయాలని కోరారు.


ఘనంగా మాజీ రాజ్యసభ సభ్యులు వొడితల రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు

- హుజురాబాద్ అభివృద్ధికోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి రాజేశ్వర్ రావు..

- వేడుకల్లో పాల్గొన్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్

కరీంనగర్/ హుజురాబాద్/ సెప్టెంబర్ 16/ అక్షరం న్యూస్:

హుజురాబాద్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ రాజేశ్వర్ రావు అని వారు చేసిన పనులే ఇప్పటికీ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని,వారు చూపిన బాటలో నడుస్తూ ప్రజలకు మరింత సేవ అందజేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున మాజీ రాజ్యసభ సభ్యుడు వొడితల రాజేశ్వర్ రావు జయంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డులో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.రాజకీయాలకు అతీతంగా ఈ వేడుకల్లో పలువురు ఆయన అభిమానులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత హుజురాబాద్ ప్రాంతానికి పెద్దదిక్కుగా ఇక్కడి అవసరాలకు తగ్గట్టుగా పలు అభివృద్ధి పనులు చేశారని,ఆయన దూరదృష్టి వల్ల ఆ సేవలు ఇప్పటితరానికి కూడా ఉపయోగపడుతున్నాయని అన్నారు.అనంతరం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు, అధికార ప్రతినిధులు,అన్ని మండల,పట్టణ అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు,ప్రజా ప్రతినిధులు,బ్లాక్ కాంగ్రెస్,ఎస్సీ సెల్,బీసీ సెల్,మైనారిటీ,సేవాదళ్,సోషల్ మీడియా,అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రతి వీధిలోని చివరి ఇంటి వరకు పైప్ లైన్ ద్వారా నీరు అందించడమే మా లక్ష్యం

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రతి వీధిలోని చివరి ఇంటి వరకు పైప్ లైన్ ద్వారా రక్షిత మంచి నీటి సరఫరా అందించడమే లక్ష్యంగా ఎం ఎల్ ఎ పని చేస్తున్నారని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. యు ఐ డి ఎఫ్ ప్రాజెక్ట్ లో భాగంగా 2 వ డివిజన్ లో చేపట్టిన నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ మంచినీళ్ళశి దించడానికి యు ఐ డి ఎఫ్ పథకం ద్వారా రూ 88.00 కోట్ల నిధులతో నగరంలో కొత్తగా 8 ఉపరి తల జలాశయాలతో పాటు నీటి సరఫరా పైప్ లైన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. వీటిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి నల్లా కనెక్షన్లు ఇచ్చి ప్రజలందరికీ రక్షిత మంచి నీరు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. రెండవ డివిజన్ లో రోడ్లు , కాలువలు , వీధి దీపాల ఏర్పాటు పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వెంగళ బాపు , కార్పొరేటర్ బాలసాని తిరుపతి , నాయకులు భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సగం ధరకే ఉల్లిపాయలు అందించాలి

సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 16: అక్షరం న్యూస్:

ఆంధ్రప్రదేశ్ తరహాలో తెలంగాణలోనూ రేషన్ దుకాణాల ద్వారా సగం ధరకే వారానికి రెండు కిలోల ఉల్లిపాయలు అందించాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యావసర ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున రేషన్ ద్వారా నిత్యావసర సరుకులు అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.



పోషకాహారంతోనే తల్లీబిడ్డలకు ఆరోగ్యం - సీడీపీఓ స్వరూప

హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 16/అక్షరం న్యూస్:-

రాష్ట్రీయ పోషణ్ మా కార్యక్రమంలో భాగంగా మల్లారం గ్రామంలో బుధవారం పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గూడెల్లి కల్పన తిరుపతిరెడ్డి అధ్యక్షతన సీడీపీఓ స్వరూప ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ స్వరూప మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, పప్పుధాన్యాలు, తాజా పండ్లు కూరగాయలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని ఆరు నెలల వరకు తల్లిపాలను మాత్రమే అందించాలని ఆ తర్వాత అనుబంధ ఆహారాన్ని ప్రారంభించాలని సూచించారు. సర్పంచ్ కల్పన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ స్థానికంగా లభించే ఆకుకూరలు కూరగాయలు తాజా పండ్లతో పాటు అధిక ప్రోటీన్లు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని తల్లులకు సూచించారు. తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణకు పోషకాహారం ఎంతో కీలకమని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు, శ్రీధర్, రజిత, సూపర్‌వైజర్ అనితాదేవి, గ్రామ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు శోభ, పద్మ, తిరుమల, ఏఎన్ఎం గీత, ఆశ కార్యకర్తలు భాగ్యలక్ష్మి, ఎలీషా, రాధికతో పాటు తల్లులు, గ్రామస్థులు, చిన్నారులు పాల్గొన్నారు.



లక్ష్మీపురంలో ఎన్ టి పిసి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం


జ్యోతినగర్, ఎన్టీపీసీ:



రామగుండం 21వ డివిజన్ లక్ష్మీపురంలోని ఎఫ్‌సీఐ గేట్ సమీపంలోని కమ్యూనిటీ హాల్ వద్ద పట్టణ ఆరోగ్య కేంద్రం సమీపంలో కందుల స్వరూప సతీష్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో, ఎన్టీపీసీ సామాజిక బాధ్యత నిధుల సహకారంతో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎన్టీపీసీ సంచార వైద్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ పూజ నేతృత్వంలోని వైద్య బృందం ప్రత్యేకంగా హాజరై సేవలందించింది. శిబిరంలో కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. చూపు మందగించడం, కంటి మంట, దురద, నీరు కారడం, కంటి ఎర్రబడటం తదితర సమస్యలను పరీక్షించి, అవసరమైన వారికి వైద్య సలహాలు, సూచనలు అందించారు. వైద్యుల సూచనల మేరకు అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేశారు.వైద్య బృందంలో నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ పూజ, వైద్యాధికారులు డాక్టర్ శృతి, డాక్టర్ విజయ్, స్టాఫ్ నర్స్ శారద, ఔషధ నిపుణురాలు సింధు, ప్రయోగశాల సాంకేతిక నిపుణుడు అన్వర్ పాల్గొన్నారు. లక్ష్మీపురం డివిజన్‌కు చెందిన మహిళలు, వృద్ధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో శిబిరానికి హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు, మందులను ఉచితంగా అందించడంతో శిబిరం విజయవంతమైంది.

వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొండల రాజేందర్ కుమార్ డిమాండ్

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :



బీటెక్ విద్యార్థిని అక్షితా రాణి మరణానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొండల రాజేందర్ కుమార్ డిమాండ్ చేశారు. దర్యాప్తులో ఎవరైనా బాధ్యులుగా తేలితే వారిపై హత్యకు సంబంధించిన కేసులతో పాటు వర్తించే అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అక్షితా రాణి దళిత సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిని అని, తనకు ఎదురైన సమస్యపై సంబంధిత జీఎంకు ముందుగానే ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు, బాధితుల తరఫున ఆరోపణలు ఉన్నాయని రాజేందర్ కుమార్ తెలిపారు. ఆ ఫిర్యాదుపై అధికారులు సకాలంలో స్పందించి తగిన చర్యలు తీసుకుని ఉంటే పరిస్థితి ఇంత దూరం వెళ్లకుండా ఉండేదని వారు పేర్కొంటున్నారని చెప్పారు.అక్షితా రాణి మరణానికి దారితీసిన పూర్తి పరిస్థితులపై అన్ని కోణాల్లో విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని ఆయన కోరారు. జీఎం నిర్లక్ష్యం లేదా వివక్షకు ఈ ఘటనతో సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో తేలితే, చట్టప్రకారం అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తీవ్ర విషాదంలో ఉన్న అక్షితా రాణి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.50 లక్షల నష్టపరిహారం అందించాలని రాజేందర్ కుమార్ కోరారు. కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, మూడు ఎకరాల భూమి, సింగరేణి సంస్థలో ఉద్యోగం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అట్రాసిటీ చట్టం కింద చట్టప్రకారం అందాల్సిన పరిహారం, పునరావాసం, ఇతర ప్రభుత్వ సహాయాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలని కోరారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని, జిల్లాకు చెందిన రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా కుటుంబానికి అండగా నిలవాలని రాజేందర్ కుమార్ కోరారు. న్యాయం జరిగే వరకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు.

గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను సీపీ స్వయంగా సందర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవాలను పోలీసుల అనుమతులు, నిబంధనలకు లోబడి నిర్వహించుకోవాలని సూచించారు.ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని, మండపాల వద్ద విద్యుత్ అలంకరణలు, వైరింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద నిర్వాహకులు 24 గంటలూ అందుబాటులో ఉండాలని,భద్రత కోసం తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పెట్రోల్ కార్లు,బ్లూకోట్స్ సిబ్బందితో 24 గంటలూ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు సీపీ తెలిపారు.ప్రతిరోజూ పోలీసు అధికారులు గణేష్ మండపాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లు,భక్తులకు అందుతున్న సౌకర్యాలు,ఇతర పరిస్థితులను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని సీపీ తెలిపారు. మండపాల నిర్వాహకులు కూడా పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.నిమజ్జనం పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, పోలీసుల సూచనలను పాటిస్తే గణేష్ ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా నిర్వహించుకోవచ్చని సీపీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మండపాల వద్ద ఏవైనా అనుకోని సంఘటనలు లేదా అనుమానాస్పద పరిస్థితులు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీపీ సూచించారు. సీపీ వెంట మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్,ఏసీపీ ఆర్.ప్రకాష్, ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు తదితర పోలీసు అధికారులు ఉన్నారు.



మేడిపల్లిభరత్‌నగర్ రహదారిపై సెంట్రల్ లైట్లు వెలిగించాలి

మున్సిపల్ కమిషనర్‌కు ఏఐటీయూసీ నేతల వినతి

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం :

ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ నుంచి భరత్‌నగర్ వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఏఐటీయూసీ నేతలు రామగుండం మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. సెంట్రల్ లైటింగ్ స్తంభాలు ఏర్పాటు చేసి దాదాపు సంవత్సరం గడుస్తున్నా ఇప్పటికీ లైట్లు వెలగకపోవడంతో రాత్రివేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మేడిపల్లి రహదారిని ఆనుకుని ఉన్న ఇందిరమ్మ కాలనీ, పీకే రామయ్య కాలనీ, మేర కాలనీ, అన్నపూర్ణ కాలనీ ప్రజలు రాత్రి వేళల్లో చీకటితో అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం వినాయక నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్న నేపథ్యంలో, త్వరలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు కూడా ప్రారంభం కానున్నందున రహదారిపై వెలుతురు సౌకర్యం కల్పించడం అత్యవసరమని తెలిపారు.మున్సిపల్ అధికారులు తక్షణమే చొరవ తీసుకుని మేడిపల్లి రోడ్డు నుంచి భరత్‌నగర్ వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైట్లను వెలిగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ మేరకు స్థానిక ఏఐటీయూసీ నేత నాంసాని శంకర్‌తో పాటు రెడపాక లక్ష్మణ్, టి.సత్యనారాయణ, బి.అర్జున్, జి.మహేశ్వరరావు, ఏ.రాజేందర్‌రెడ్డి, ఎం.మల్లేష్, జి.లక్ష్మణ్ తదితరులు మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ సంఘంగా ఖిలాషాపురం మహేశ్వరి గ్రామ సంఘం

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) సెప్టెంబర్ 16:

మండలంలో ని ఖిలాషాపురం గ్రామానికి చెందిన మహేశ్వరి గ్రామ సమైక్య సంఘం జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ సంఘం అవార్డుకు ఎంపికైంది.జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా మహేశ్వరి గ్రామ సంఘం తరఫున అధ్యక్షురాలు బూరుగు లావణ్య అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సంఘం సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.



జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యునికి బిజెపి ఘన స్వాగతం



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర అధికారిక పర్యటనలో భాగంగా ఎన్టీపీసీ జ్యోతి భవన్‌కు విచ్చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌కు బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో నాయకులు ఆయనను కలిసి స్వాగతం తెలిపారు.
ఈ సందర్భంగా ప్రజలు, వివిధ వర్గాల నుంచి వచ్చిన సమస్యలకు సంబంధించిన



వినతిపత్రాలను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ స్వీకరించారు. ఆయా సమస్యలను పరిశీలించి, సంబంధిత అంశాలపై తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఎన్టీపీసీ, సింగరేణి సంస్థలకు చెందిన అధికారులు, బీఎంఎస్ నాయకులు సాగర్ రాజు, భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నర్సింహారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు ముస్కుల భాస్కర్ రెడ్డి, పాలకుర్తి మండల అధ్యక్షుడు మేరుగు నరేష్ గౌడ్, నాయకులు కోడూరి రమేష్, జక్కుల పద్మ, ప్రవీణ్, ఏ. రాజయ్య, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మన దేశానికి ప్రగతికి ఇంజినీర్లే చోదకశక్తి

ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణలో ఉత్సాహంగా ఇంజినీర్స్ డే వేడుకలు



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

సాంకేతిక అభివృద్ధి, విద్యుత్ రంగ బలోపేతం, దేశ నిర్మాణంలో ఇంజినీర్ల సేవలు అమూల్యమైనవని పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ చంద్రమౌళి గడ్డమాంగు అన్నారు. ఇంజినీర్స్ డేను పురస్కరించుకొని ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ఆధ్వర్యంలో, ఎన్టీపీసీ కార్యనిర్వాహకుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కాకతీయ ఫంక్షన్ హాల్ లో వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ చంద్రమౌళి గడ్డమాంగు, గౌరవ అతిథిగా ఎన్టీపీసీ కార్యనిర్వాహక సంచాలకులు చందన్ కుమార్ సమంత హాజరయ్యారు. తొలుత భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్టీపీసీ గీతంతో వేడుకలు



కొనసాగాయి.ముఖ్య అతిథి డాక్టర్ చంద్రమౌళి గడ్డమాంగు మాట్లాడుతూ ఇంజినీర్లు నిరంతరం నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, ఉత్తమ ప్రమాణాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. దేశ ప్రగతిలో ఇంజినీర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ ఇంజినీర్లను ప్రోత్సహిస్తూ, సాంకేతిక నైపుణ్యాలను మరింతగా పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన హాస్య కార్యక్రమం ఆకట్టుకుంది. అనంతరం ఇంజినీర్స్ డే ప్రశ్నావళి పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ముఖ్య అతిథులు, ఇతర ప్రముఖులను కార్యనిర్వాహకుల సంఘం ప్రతినిధులు జ్ఞాపికలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన యాజమాన్యం, నిర్వాహకులు, అతిథులు, ఉద్యోగులు, పాల్గొన్న వారందరికీ సంఘం అధ్యక్షుడు పి. విశ్వనాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు



జ్యోతినగర్, ఎన్టీపీసీ:

ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ విద్యుత్ కేంద్రంలో బుధవారం పలు పర్యావరణ పరిరక్షణ, అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.
పర్యావరణ నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో, తెలంగాణ విద్యుత్ కేంద్రం బొగ్గు నిర్వహణ విభాగం సమన్వయంతో ఈ కార్యక్రమాలు చేపట్టారు. “చల్లని భూగ్రహం కోసం ప్రపంచవ్యాప్త చర్యలు” అనే ఈ ఏడాది నినాదానికి అనుగుణంగా ఓజోన్ పొర పరిరక్షణ, పర్యావరణహిత జీవన విధానాలపై అవగాహన కల్పించారు.
తెలంగాణ బొగ్గు భవన్ సమీపంలోని బొగ్గు నిర్వహణ ప్రాంతంలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎన్టీపీసీ ఆర్‌అండ్‌టీ కార్యనిర్వాహక సంచాలకుడు చందన్ కుమార్ సమంత ప్రారంభించారు. తెలంగాణ విద్యుత్ కేంద్రం నిర్వహణ విభాగం జియం ముకుల్ రాయ్, రామగుండం నిర్వహణ విభాగం అధికారి మనీష్ అగర్వాల్‌తో పాటు ఉన్నతాధికారులు, అధికారులు, కాంట్రాక్టు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండ్ల మొక్కలను నాటారు.అనంతరం పర్యావరణ నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో ఓజోన్ పొర ప్రాధాన్యం, ప్రపంచ ఓజోన్ దినోత్సవం ఉద్దేశం, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. నాటిన మొక్కలను సంరక్షించి, వాటి పెరుగుదలతో పాటు మనుగడకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చందన్ కుమార్ సమంత సూచించారు.ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణలో భాగంగా బొగ్గు నిర్వహణ విభాగం కార్యశాలలో రూపొందించిన ప్లాస్టిక్ సీసాల సేకరణ బుట్టను చందన్ కుమార్ సమంత ప్రారంభించారు. దీనిని ఎన్టీపీసీ రామగుండం టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసి ప్లాస్టిక్ సీసాలను క్రమబద్ధంగా



సేకరించేందుకు వినియోగించనున్నారు. జెడ్‌పీహెచ్ పాఠశాల, టీఎటీఎస్ విద్యార్థులకు పర్యావరణ నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీ నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల భాగస్వామ్యంతో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. విద్యార్థులకు ఓజోన్ పొర పరిరక్షణ, పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పిస్తూ ఎన్టీపీసీ ఆర్‌అండ్‌టీ అదనపు జనరల్ మేనేజర్ డి.ఎస్. రావత్ ప్రసంగించారు. చిత్రలేఖన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడే జీవన విధానాలను అలవర్చుకోవాలని, ప్రకృతి వనరులను కాపాడటంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని విద్యార్థులకు సూచించారు. ఉద్యోగులు, విద్యార్థులు, సమాజంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంతో పాటు స్థిరమైన పర్యావరణహిత విధానాలను ప్రోత్సహించడంలో ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ విద్యుత్ కేంద్రం నిరంతరం కృషి చేస్తోందని అధికారులు తెలిపారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటిన విద్యార్థులు

మానవాళి మనుగడకు మొక్కలే ఆధారం ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలి.

జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 16/అక్షరం:

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలే ఆధారమని, అమ్మ జన్మనిస్తే చెట్టు పునర్జన్మనిస్తుందని అన్నారు. ప్రస్తుత వాతావరణ కాలుష్య పరిస్థితుల దృష్ట్యా ఈ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు తమ తమ నివాస ప్రాంతాల్లోని ఖాళీ ప్రదేశాల్లో అందరూ మొక్కలు నాటడం ద్వారా తమ ఆరోగ్యంతో పాటు చుట్టుపక్కల వారి ఆరోగ్యాన్ని కూడా కాపాడిన వారవుతారని తెలిపారు. అందరూ మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేలా కృషి చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్, ఓదెలు కుమార్, గణేష్, రాజేందర్, రవీందర్, జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

24 గంటల్లో హత్య కేసును ఛేదించిన జమ్మికుంట పోలీసులు

భూవివాదాలు, కుటుంబ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి.

జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్

కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 6 /అక్షరం

జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని తనుగుల గ్రామంలో భూ వివాదం నేపథ్యంలో బొజ్జపల్లి రాజబాబు హత్యకు గురైన కేసును జమ్మికుంట పోలీసులు 24 గంటల్లో ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. చాకచక్యంగా వ్యవహరించిన పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, పోలీసు సిబ్బందిని పలువురు అభినందించారు. పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం మృతుడు బొజ్జపల్లి రాజబాబు తన తల్లి నిందితురాలు బొజ్జపల్లి లచ్చమ్మకు చెందిన భూమి విషయంలో కుటుంబ సభ్యులతో తరచూ వివాదాలకు దిగేవాడు. గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించి భూమిని మూడు వాటాలుగా విభజించి ఒక వాటాను తల్లి లచ్చమ్మకు, ఒక వాటాను రాజబాబుకు, మరో వాటాను రాజబాబు తమ్ముడు కుమార్ కుమార్తె సిరిచందనకు ఇవ్వాలని సూచించినా రాజబాబు అంగీకరించలేదు. ఈ నెల 10న మధ్యాహ్నం రాజబాబు మద్యం సేవించి తన బావ జూపాక శంకర్ ఇంటికి వచ్చి తల్లి లచ్చమ్మ, అక్క కవితతో గొడవకు దిగాడు. ఘర్షణలో నిందితులు జూపాక శంకర్, చేతి



వెంకటేష్, మారపెల్లి రాజయ్య, జూపాక సతీష్ కలిసి రాజబాబును పట్టుకుని కొట్టి మంచంపై పడవేసి అతని చేతులు, కాళ్లను మంచానికి కట్టారు. ఆ తర్వాత నిందితుడు జూపాక శంకర్ చున్నీతో మెడ బిగించి హత్య చేశాడు.అనంతరం నిందితులు జూపాక శంకర్, మారపెల్లి రాజయ్య, జూపాక శంకర్ కలిసి మృతదేహాన్ని సైకిల్‌పై తరలించి శివారు పొలంలో గుంత తవ్వి పూడ్చిపెట్టారు. నిందితులు ఉపయోగించిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భూ వివాదాలు, కుటుంబ సమస్యల విషయంలో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా న్యాయస్థానాన్ని ఆశ్రయించి చట్టపరమైన మార్గంలో పరిష్కారం పొందాలని జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బొగ్గు కొరతతో తగ్గిన విద్యుదుత్పత్తి



రామగుండం ఎన్టీపీసీలో 1,275 మెగావాట్లకే పరిమితమైన ఉత్పత్తి.. రెండు యూనిట్లు నిలిపివేత

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 16

పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:

ఒకప్పుడు సింగరేణిలో సమ్మెలు జరిగి ఉత్పత్తికి అంతరాయం కలిగి ఎన్టిపిసికి సరఫరా సక్రమంగా చేయలేకపోయేవారు. అయితే గత 30 సంవత్సరాలుగా ఎన్ టి పిసి కి బొగ్గు రవాణాలో అంతరాయం ఏ నాడు కలగలేదు. ప్రస్తుతం ఎన్ టి పి సికి సింగరేణి నుంచి సక్రమంగా బొగ్గ రవాణా సక్రమంగా జరగకపోవడంతో రా మగుండం ఎన్టీపీసీ విద్యుత్ కేంద్రంలో బొగ్గు కొరత ప్రభావం విద్యుదుత్పత్తిపై స్పష్టంగా కనిపిస్తోంది. రామగుండం కేంద్రంలో మొత్తం 2,600 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉండగా, ప్రస్తుతం 1,275 మెగావాట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి అవుతున్నట్లు తెలుస్తోంది. బొగ్గు అందుబాటు తగ్గడంతో పలు యూనిట్లలో ఉత్పత్తి సామర్థ్యానికి అనుగుణంగా విద్యుదుత్పత్తి జరగడం లేదు. కేంద్రంలోని ఏడు యూనిట్లలో ఐదో, ఆరో యూనిట్లు పూర్తిగా నిలిచిపోయాయి. ఐదో యూనిట్ వార్షిక మరమ్మత్తుల నిమిత్తం లాంగ్ షట్ డౌన్ చేశారు. ఆరో యూనిట్‌లో బొగ్గు నిల్వలు అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. దీంతో ఆరో యూనిట్ ల పవర్ జనరేషన్ నిలిపివేశారు .ప్రస్తుతం మొదటి యూనిట్ 123 మెగావాట్లు, రెండో యూనిట్ 131 మెగావాట్లు, మూడో యూనిట్ 103 మెగావాట్లు, నాలుగో యూనిట్ 438 మెగావాట్లు, ఏడో యూనిట్ 479 మెగావాట్ల చొప్పున విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. దీంతో మొత్తం ఉత్పత్తి 1,275 మెగావాట్లకు పరిమితమైంది. రామగుండం ఎన్ టి పి సి లో విద్యుదుత్పత్తికి గంటకు సుమారు 1,013 టన్నుల బొగ్గు వినియోగం జరుగుతోంది. ముఖ్యంగా తక్కువ బంకర్ నిల్వలు ఉన్న ఆరో, ఏడో యూనిట్ల పరిస్థితి ఆందోళనకరంగా కనిపిస్తోంది. బొగ్గు సరఫరా పరిస్థితి మెరుగుపడకపోతే విద్యుదుత్పత్తిపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని తెలుస్తోంది. రోజు 36 వేల టన్నుల బొగ్గు రామగుండం ఎన్టిపిసి అవసరం ఉండగా స్టాక్ యార్డ్లో ఎప్పుడూ ఆరు లక్షల తనలో బొగ్గు నిలువ ఉండేది. అలాంటిది బొగ్గు నిలువలు అడుగంటి పోతున్నాయి. రోజు 15 రేక్స్ (రైలు వ్యాగన్లు) ద్వారా వచ్చే బొగ్గు ప్రస్తుతం మూడు నాలుగు పడిపోయింది. దీంతో అనివార్యంగా ఎన్టిపిసి పవర్ జనరేషన్ తగ్గించుకోవాల్సి వచ్చింది.

భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :

శాలపల్లి రోడ్డులోని ఏ రావు ఎట్టర్నా అపార్ట్‌మెంట్‌లో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. అపార్ట్మెంట్ అధినేత విక్రమసింహారావు ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షిస్తూ బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు.వినాయకుడి సన్నిధిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, మహిళలు సంప్రదాయ దుస్తుల్లో కోలాటాలు ఆడుతూ భక్తి గీతాలతో వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. చిన్నారులు, మహిళలు, అపార్ట్‌మెంట్ వాసులు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో కొలిస్తే కుటుంబాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం కలుగుతాయని భక్తులు విశ్వసిస్తున్నారు. భక్తి, సంప్రదాయం, సామూహిక ఐక్యతను చాటుతూ అపార్ట్‌మెంట్ వాసులు వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తున్నారు.



అంబేద్కర్ ను దూషించిన అమర ప్రసాద్ ను అరెస్టు చేయాలి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)సెప్టెంబరు 16:



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను దూషించిన అమర ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేయాలని అంబేద్కర్ సంఘం నాయకుడు రాసమల్ల మల్లేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రం లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ను అవమానపర్చే విధంగా ఉన్న 'కల్పిత నాయకుడు పుస్తకాన్ని వెంటనే మార్కెట్లోకి రాకుండా ఆపివేయాలని అన్నారు. అంబేద్కర్ పై ఎవ్వరు తప్పుగా మాట్లాడినా.. అంబేద్కర్ వాదుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎనమల్ల సత్యనారయణ, నరసింగరాజు, కొండ్ర లిం గస్వామి, మాటూరి శివ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ ధరలకే ఇసుక

మద్నూర్ / సెప్టెంబర్ 16 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)

డోంగ్లీ గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బాన్సువాడ ఆర్డీఓ రవీందర్ రెడ్డి పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను సందర్శించి, లబ్ధిదారులతో మాట్లాడి ఇసుక సరఫరా, ధరల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇసుకను ఏ ధరకు తెచ్చి ఇస్తున్నారని లబ్ధిదారులను ప్రశ్నించగా, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఇసుక సరఫరా చేస్తున్నట్లు వారు ఆర్డీఓకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక లబ్ధిదారులకు నిర్ణయించిన ధరలకు సక్రమంగా అందేలా చూడాలని అధికారులకు సూచించారు.ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న ఆర్డీఓ, నిర్మాణ పనులను వేగవంతం చేసి ఇళ్లను త్వరగా పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరేలా అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఆర్డీఓ రవీందర్ రెడ్డి తో పాటు స్థానిక తహసీల్దార్ రంజిత్ కుమార్, గిర్దవార్ సాయి బాబా, లబ్ధిదారులు ఉన్నారు.

